


# ఆదిలాబాద్-మంచిర్యాల



సూర్య

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్

గురువారం ఫిబ్రవరి 01 , 2024 | 9 పేజీలు


## ఎవరికి లాభం చేకూరింది?

**-బోర్డులకే పరిమితమైన కీడా ప్రాంగణం**

**- ప్రజాధనాన్ని వృథా చేశారనే ఆరోపణలు**

**-మూతపడ్డ బడి ఆవరణకు క్రీడా ప్రాంగణ**

**-బోర్డు పెట్టి చేతులు దులుపుకొన్న అధికారులు**




**నేరడిగొండ, జనవరి 31, సూర్య మేజర్ న్యూస్:**

గత బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లెప్రకృతి వనాలు, సెగ్రిగేషన్షెడ్,డంపింగ్ యార్డు, క్రీడా ప్రాంగణాలు లక్షలు వెచ్చించి ప్రతి గ్రామానికి ఏర్పాటు చేసారు.అవి ఎవరికి లాభాన్ని చేకూర్చాయని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మండలంలోని దర్బా గ్రామంలోని మూతపడ్డ బడి చిన్న ఆవరణకు క్రీడా ప్రాంగణ బోర్డు పెట్టి, అధికారులు చేతులు దులుపుకొన్నారని,గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.క్రీడా ప్రాంగణం కోసం ప్రతి గ్రామానికి ఎకరం స్థలాన్ని సేకరించాలి,కానీ అక్కడున్న కొద్దిపాటి స్థలానికి పాఠశాల ఆవరణలో క్రీడాప్రాంగణం,అని బోర్డు,ఏర్పాటు చేసి బిల్లులు దండుకున్నరని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇందులో అధికారుల పాత్ర ఉండటంతో విచ్చలవిడిగా ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని గ్రామస్థులు మండిపడుతున్నారు. ఈ విషయమై ఉపాధి హామీ ఎపిఓ ను వివరణ కోరగా,మండలంలో క్రీడా ప్రాంగణం కోసం వడూర్,కుమారి గ్రామాల్లో పూర్తి స్థలాన్ని, సేకరించినట్లు తెలిపారు.మిగితా గ్రామాల్లో అనువైన స్థలము దొరకలేదు,వాటికి బిల్లులు కూడా చేయలేదని,ఆయన తెలిపారు.

# ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

**-పంచాయితీ రాజ్,గ్రామీణాభివృద్ధి, మహిళా,శిశు సంక్షేమ శాఖ మంత్రి డి.అనసూయ (సీతక్క)**

**ఆదిలాబాద్, జనవరి 31 సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలనీ పంచాయితీ రాజ్,గ్రామీణాభివృద్ధి, మహిళా,శిశు సంక్షేమ శాఖ మంత్రి డి.అనసూయ ( సీతక్క ) అధికారులను ఆదేశించారు. బుధవారం ఇంద్రవెల్లి, కేస్లాపూర్ లలో సిఏం పర్యటన ఏర్పాట్లను స్థానిక ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తో కలిసి ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో ఏర్పాటు చేసిన





సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, ఫిబ్రవరి 2 న రాష్ట్ర ముఖ్యమంత్రి ఇంద్రవెల్లి, కేస్లాపూర్ పర్యటన నేపథ్యంలో అధికారులు సమన్వయంతో ఏర్పాట్లను చేపట్టాలని ఆదేశించారు. నాగోబా దేవాయంలో ప్రత్యేక పూజలు, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, స్టాల్ సందర్శన, అలాగే దర్బార్ హాల్ లో అధికారులతో నిర్వహించున్న సమావేశం సిఏం పాల్గొంటారని తెలిపారు. అనంతరం ఇంద్రవెల్లి మండల కేంద్రంలోని అమరుల స్తూపం వద్ద స్మృతి వనం ఏర్పాటు, బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ఏర్పాట్లను సమర్థవంతంగా చేపట్టాలని ఆమె ఆదేశించారు. అనంతరం ఇంద్రవెల్లి అమరుల స్తూపం వద్ద మంత్రి, ఎమ్మెల్యే, అధికారులు నివాళులు అర్పించారు. అంతకుముందు నాగోబా దర్శనం, హెలి ప్యాడ్, దర్బార్ హాల్, ఇంద్రవెల్లి స్తూపం వద్ద చేపడుతున్న ఏర్పాట్లను కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యే, పిఓ లతో కలిసి మంత్రి పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేసారు. ఈ పర్యటనలో జిల్లా ఎస్పీ గౌస్ అలాం, ఇంచార్జి పిఓ ఖుష్బూ గుప్త, శిక్షణ సహాయ కలెక్టర్ వికాస్ మోహతో, ఆలయ కమిటీ సభ్యులు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించేందుకు చర్యలు.జిల్లా ఎన్నికల అధికారి.జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**మంచిర్యాల ప్రతినిధి,జనవరి 31,సూర్య మేజర్ న్యూస్ :**

ఫొటో ఓటరు జాబితా సవరణ కార్యక్రమం-2024లో భాగంగా స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని మంచిర్యాల రాజస్వ మండల అధికారి కార్యాలయంలో కొనసాగుతున్న ఫారం 6, 7, 8 ద్వారా వచ్చిన దరఖాస్తుల ఆన్లైన్ ప్రక్రియను మంచిర్యాల రాజస్వ మండల అధికారి, మంచిర్యాల నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి వి.రాములుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 18, 19 సం॥ఎలు వయస్సు ఉన్న ప్రతి ఒక్కరు తమ వివరాలు ఓటరు జాబితాలో నమోదు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని, నూతన ఓటరు నమోదు చేసేందుకు వయస్సు నిర్ధారణ కొరకు జనవరి 1, 2024ను ప్రామాణికంగా తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.



ముసాయిదా ఓటరు జాబితాపై ఫిబ్రవరి 2న అభ్యంతరాలను, ఫిర్యాదులను పరిష్కరించి, 6వ తేదీన పారామీటర్లు పరిశీలించి తుది జాబితా ప్రచురణ కొరకు ఎన్నికల సంఘం అనుమతి పొంది ప్రచురణ కొరకు పూర్తి వివరాలతో జాబితా రూపొందించడం జరుతుందని, 8వ తేదీన తుది జాబితా ప్రచురించడం జరుగుతుందనని తెలిపారు. ఎలాంటి పొరపాట్లు, అవకతవకలు లేకుండా స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించేందుకు చర్యలు తీసుకోవాలని, ఫొటో సిమిలారిటీ, 2 చోట్ల ఓటరు కార్డు కలిగి ఉండటం, మృతి చెందిన వారి వివరాలు ఓటరు జాబితా నుండి తొలగించడంపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని తెలిపారు. నూతన ఓటరు నమోదు, జాబితాలో సవరణలు, మార్పులు, తొలగింపుల కొరకు 6, 7, 8 ఫారముల ద్వారా అందిన దరఖాస్తులను పరిశీలించి భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఈ సందర్భంగా అధికారులకు దరఖాస్తుల పరిశీలన, ఆన్లైన్లో నమోదుపై పలు సూచనలు, సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సకాలంలో పోషకాహారం అందించడం ద్వారా ఆరోగ్య పరిరక్షణ

## - జిల్లా స్త్రీ, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధులు సంక్షేమశాఖ అధికారి కె. చిన్నయ్య

**మంచిర్యాల,జనవరి 31,సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలు, 0–5 పిల్లలకు సకాలంలో పోషకాహారం, అనుబంధ ఆహారం అందించడం ద్వారా ఆరోగ్య పరిరక్షణకు కృషి చేయడం జరుగుతుందని జిల్లా స్త్రీ, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధులు సంక్షేమశాఖ అధికారి కె. చిన్నయ్య అన్నారు.





బుధవారం జిల్లాలోని చెన్నూర్, లక్షెట్టిపేట ప్రాజెక్టులను యునిసెఫ్ రాష్ట్ర ప్రతినిధి శివాల్కారెడ్డి, రాష్ట్ర ఐ.టి. కమిటీ ప్రతినిధి హరిణి నీలేష్లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా స్త్రీ, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధులు సంక్షేమశాఖ అధికారి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా సంక్షేమశాఖ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల ద్వారా సంక్షేమ పథకాలను సక్రమంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రభుత్వ కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకువెళ్ళేందుకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల పరిధిలోని గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలకు సకాలంలో పోషకాహారం అందించడంతో పాటు వారి బరువు, ఆరోగ్య స్థితిగతులను పర్యవేక్షించడం జరుగుతుందని, మరింత మెరుగు పరిచే దిశగా అధికారులు, సిబ్బందికి తగు సూచనలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల, లక్షెట్టిపేట సి.డి.పి.ఓ.లు ఎ. విజయలక్ష్మి, ఎం.రేష్మ, పోషణ్ అభియాన్ డి.సి. రజిత, సమన్వయకర్తలు సతీష్, లక్ష్మి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గద్దర్ 76వ జయంతి వేడుకలు



**మంచిర్యాల టౌన్, జనవరి 31, సూర్య మేజర్ న్యూస్.**

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని రాముని చెరువు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన మాట, పాట, ఆట ద్వార ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం తన చివరి ఊపిరి వరకు పోరాడిన గద్దర్ 76వ జయంతి కార్యక్రమాన్ని అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముందు గద్దర్ చిత్రపటానికి పలువురు వాకర్స్ సభ్యులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు వాకర్ సభ్యులు మాట్లాడుతూ ప్రజా యుద్ధనౌక గద్దర్ గారి జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లా రామచంద్రపురం మండలములోని తెల్లాపూర్ లో గద్దర్ విగ్రహం ఏర్పాటుకు హెచ్ ఎం డి ఏ కు చెందిన 1076 గజాల స్థలాన్ని కేటాయించి స్మృతివనం ఏర్పాటు చేయడం పట్ల ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గజెల్లి వెంకటయ్య, ఉపాధ్యక్షులు బూర్ల జ్ఞాని, సెక్రటరీ సాగర్ల రవి, పి రామ్ రెడ్డి, సభ్యులు రావు, లక్ష్మణ్, కళ్యాణ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం తొలి బహిరంగ సభను విజయవంతం చేయాలి

## -ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులకు ఆదేశాలు

## -సభా హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించిన మంత్రి సీతక్క

**ఇంద్రవెల్లి,జనవరి31,సూర్య మేజర్ న్యూస్**

ఫిబ్రవరి 2న ఇంద్రవెల్లి లో నిర్వహించే భారీ బహిరంగ సభను అన్ని వర్గాల ప్రజలు తరలి వచ్చి విజయవంతం చేయాలని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు. బుదవారం ఇంద్రవెల్లి ,కేస్లాపూర్



గ్రామంలోని మెస్రం వంశీయుల ఆరాధ్య దైవం నాగోబా ను ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నాగోబా దర్బారులో ఏర్పాటు చేసిన జిల్లా అధికారుల సమీక్ష సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని అధికారులతో అనేక అంశాల పై చర్చించారు ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశించారు. తదనంతరం మండల కేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద తమ హక్కుల కోసం పోరాడి అసువులు బాసిన అమరవీరులకు స్థానిక ఎమ్మెల్యే బొజ్జుపటేల్ తో కలసి నివలర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మీడియా సమావేశంలో మాట్లాడారు ముఖ్యమంత్రి హోదాలో సీఎం రేవంత్ రెడ్డి నిర్వహించే మొదటి భారీ బహిరంగ సభకు అన్ని వర్గాల ప్రజలు తరలి వచ్చి విజయవంతం చేయాలని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు. ఇంద్రవెల్లి అమరవీరుల త్యాగాలను స్మరించుకునే విధంగా గొప్ప స్మృతివనం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఉమ్మడి అదిలాబాద్ కు సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాలను అమరవీరుల పోరాట స్ఫూర్తితో ఇక్కడ నుండి శ్రీకారం చుట్టనున్నారనీ స్పష్టించేశారు. అదిలాబాద్ జిల్లా మీద సీఎం రేవంత్ రెడ్డికి ఉన్న ప్రత్యేకమైన అభిమానం ఆదరణ ఉందని గుర్తు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్ష పదవిలో ఉన్నప్పుడు ఇచ్చిన మాట ప్రకారం అమరవీరుల కుటుంబాలకు ఇల్లులతోపాటు ఇంటి స్థలాలకు పట్టాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. అదిలాబాద్ జిల్లా పోరాట జిల్లాతో పాటు వెనుక బాటుతనంకూడా ఈ జిల్లానాని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క పాదయాత్ర కూడా ఇక్కడ నుండే ప్రారంభించారని గుర్తు చేశారు. ఇద్దరి సమన్వయంతోటి నిధులు జిల్లా అభివృద్ధికి కృషి చేస్తారని తెలిపారు. ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి దిశగా సీఎం రేవంత్ రెడ్డి అడుగులు వేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ఏర్పట్టణం సమర్థవంతంగా చేపట్టాలని ఆమె ఆదేశించారు. అనంతరం సభా హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ పర్యటనలో కలెక్టర్ రాహుల్ రాజ్ జిల్లా ఎస్పీ గౌస్ అలం ఇంచార్జి పిఓ ఖుష్బు గుప్త శిక్షణ సహాయ కలెక్టర్ వికాస్ మహత్ వివిధ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీ కమ్యూనిటీ షెడ్ నీ ప్రారంభించిన జడ్పిటిసి



**తలమడుగు,జనవరి 31, సూర్య మేజర్ న్యూస్.**

ఆదివాసి గ్రామాలకు మేమెప్పుడూ తోడుగానే ఉంటామని జడ్పిటిసి గోకా గణేష్ రెడ్డి అన్నారు. తలమడుగు మండలంలోని సకినాపూర్ గ్రామంలో బుధవారం రోజు ఎమ్మెల్సీ నిధులనుంచి ఎస్టి కమ్యూనిటీ షెడ్ రూ.5 లక్షలతో నిర్మించడం జరిగింది. దాన్ని ఈరోజు జడ్పిటిసి గోక గణేష్ రెడ్డి స్థానిక సర్పంచ్ మారుతి రిబ్బన్ కట్ చేసి ప్రయాణించారు. అనంతరం సర్పంచ్ పదవికి బుధవారం చివరి రోజు కావడంతో స్థానిక సర్పంచ్ సేవలను నాయకులు గ్రామస్తులు కొనియాడుతూ వారిని కాలువతో సత్కరించి ఘనంగా విడుకలు పలికారు. జడ్పిటిసి గోక గణేష్ రెడ్డి మాట్లాడుతూ ఆదివాసి ప్రజలకు నేనెప్పుడూ అండగా ఉంటానని కష్ట సమయంలో ఎప్పుడూ నాకు కలిసిన వారికి నా వంతుగా సహాయం చేస్తూనే ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మారుతి, మాజి జడ్పిటిసి బాబన్న, కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ రాజేశ్వర్, నాయకులు రమేష్ రెడ్డి వెంకన్న, సంతోష్, ప్రతాప్, పోశెట్టి, నగేష్ తదితరులున్నారు.



# ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాము అధికారుల సమీక్ష సమావేశం

**మంచిర్యాల టౌన్,జనవరి31,సూర్య మేజర్ న్యూస్:** మంచిర్యాల్ పట్టణంలోని వివేకవర్ధిని డిగ్రీ,పీజీ కళాశాలలో అదిలాబాద్,నిర్మల్,కొమురం భీం ఆసిఫాబాద్,మంచిర్యాల జిల్లాల




ప్రోగ్రాము అధికారుల సమీక్ష సమావేశం బుధవారం మంచిర్యాల జిల్లా కన్వీనర్ డా. చంద్రమోహన్ గౌడ్ ఉదారి అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కాకతీయ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఈసం నారాయణ మాట్లాడుతూ దేశ భవిష్యత్తు నిర్మాతలు నేటి విద్యార్థులే అని,సామాజిక చైతన్యానికి సంఘ సేవలో విద్యార్థి దశ నుంచే భాగస్వాములు చేయడమే ఎన్ఎస్ఎస్ లక్ష్యం అని అన్నారు.విద్యార్థి దశ నుంచే తోటి వారికి సహాయపడేలా జాతీయ సేవా పథకం కార్యక్రమం 1969 లో కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిందన్నారు.ఒక మనిషి మరొక మనిషికి సహకరించడం మానవతా లక్ష్యమని అదేవిధంగా మనం పదిమందిలో ఉన్నప్పుడు మన వల్ల పదిమందికి ప్రయోజనం ఉండేలా ప్రవర్తించడమే సామాజిక లక్ష్యం అని అన్నారు పరస్పరం సహకారం పరోపకారం మంచిగా ప్రవర్తించడమే సంఘ సేవ అని డాక్టర్ నారాయణ పేర్కొన్నారు. జాతీయ సేవా పథకం కార్యక్రమంలో విద్యార్థులు తమ కళాశాల పరిధిలోని పలు గ్రామాలనుదత్తత తీసుకొని స్వచ్ఛంద సేవా కార్యక్రమం నిర్వహించేలా ప్రోగ్రాం అధికారులు చొరవ చూపాలన్నారు. ఎన్ఎస్ఎస్ శిబిరాలలో గ్రామాల్లో పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రజలకు అవగాహన కల్పించాలని,పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత, పరిశుభ్రత, ఆరోగ్య సూత్రాల పై ప్రజలకు వివరించాలన్నారు. స్వచ్ఛతతో పాటు మొక్కల పెంపకం పై గ్రామాల్లో విస్తృత ప్రచారం చేసేలా విద్యార్థులతో ప్రోగ్రాం అధికారులు కార్యక్రమ రూపొందించాలన్నారు. సంపూర్ణ అక్షరాస్యత వయోజన విద్య జనాభా నియంత్రణ. అంటు వ్యాధులు, మూఢనమ్మకాల పై అవగాహణ కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా సోన్ మండల సర్వసభ్య సమావేశం

## - సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

**సోన్, జనవరి 31 సూర్య మేజర్ న్యూస్:** సోన్ మండల కేంద్రంలోని రైతు వేదిక క్లస్టర్ లో బుధవారం నిర్వహించిన మండల సర్వ సభ్య సమావేశం ప్రశాంతంగా ముగిసింది. మండల సర్వసభ్య సమావేశానికి నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి హాజరై పాల్గొన్నారు. ముందుగా మండలంలోని వివిధ గ్రామాల లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పంపిణీ చేశారు. అనంతరం ఎంపీపీ బర్ల మానస హరీష్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సర్వ సభ్య



సమావేశంలో వివిధ శాఖల అభివృద్ధిపై సమీక్షించారు. ఇందులో భాగంగా విద్యాశాఖ, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, మత్స్య శాఖ, విద్యుత్, ఆర్టీసీతో పాటు పలు శాఖల అధికారులతో ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి సమీక్షించారు. వైద్య ఆరోగ్యశాఖ పై సమీక్షించేటప్పుడు సోన్ పీహెచ్సీలో ప్రతిరోజు విధులు నిర్వహిస్తున్న ఆయుష్ డాక్టర్ వెంకటేశ్ను ఆస్పత్రిలో ఎంతమంది సిబ్బంది ఉన్నారో వివరాలు అడిగారు. ఎంబిబిఎస్ డాక్టర్ ఉన్నారా అని అడుగగా, డిప్యూటేషన్లో ఉన్నాడని సమాధానం చెప్పడంతో ఎమ్మెల్యే ఎంబీబీఎస్ డాక్టర్ ఎందుకు లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంబిబిఎస్ డాక్టర్ లేకుండా కు చికిత్స ఎలా అందిస్తారని ప్రశ్నించారు. అందుకు డాక్టర్ వెంకటేష్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి తో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాస్కు అదనపు బాధ్యతలు




నిర్వహిస్తున్నారని, అందుకు ఆస్పత్రికి రావడంలేదని సమాధానం చెప్పడంతో, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి డిఎం అండ్ హెచ్ ఓ కు ఫోన్ చేసి మెడికల్ ఆఫీసర్ కు అదనపు బాధ్యతలు, డిప్యుటేషన్ ఎందుకు ఇచ్చారని ఫోన్లో ఆరా తీశారు. గత నెల రోజుల నుండి డాక్టర్ శ్రీనివాస్ డ్యూటీకి రావడం లేదని అంటూ, తప్పనిసరిగా సోన్ పీహెచ్సీలో వారం రోజుల్లో డాక్టర్ శ్రీనివాస్ విధులకు హాజరుకావాలని హెచ్చరించారు. అలాగే వివిధ శాఖల అధికారులతో ప్రజలకు ఎలాంటి ఆటంకాలు జరగకుండా చూడాలని సూచించారు. అనంతరం సర్పంచ్ ల పదవీ కాలము బుధ వారంతో ముగియడంతో ఎంపీపీ బర్ల మానస హరీష్ రెడ్డి ఆధ్వర్యంలో సర్పంచులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బర్ల మానస హరీష్ రెడ్డి, ఎంపీడీవో మోహన్ రెడ్డి, ఎంపీఓ కలీం, మండల రెవెన్యూ అధికారులు, మండల పరిషత్ అధికారులు, వివిధ గ్రామాల పంచాయతీ సెక్రెటరీ లు, సర్పంచ్ లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.



## ఆదిలాబాద్ జిల్లాబిజెపి అధ్యక్షుడుగా పతంగే బ్రహ్మానంద్

**గుడిహత్నూర్,జనవరి 31 మేజర్ సూర్య న్యూస్** అదిలాబాద్ జిల్లా బిజెపి అధ్యక్షుడిగా గుడిహత్నూర్ మండల జెడ్పిటిసి పతంగె బ్రహ్మానంద్ నియమితులయ్యారు ఈ మేరకు



మంగళవారం బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి నియామక పత్రాలను విడుదల చేశారు ఈ సందర్భంగా పతంగె బ్రహ్మానంద్ మాట్లాడుతూ తమపై నమ్మకంతో బిజెపి జిల్లా అధ్యక్షుడిగా పదవిని అప్పగించిన రాష్ట్ర బిజెపి అధ్యక్షులు కిషన్ రెడ్డి కి బిజెపి స్టేట్ జనరల్ సెక్రెటరీ ప్రేమేందర్ రెడ్డికి అదిలాబాద్ ఎమ్మెల్యేపాయల్ శంకర్ కు ధన్యవాదాలు తెలిపారు. గుడిహత్నూరు జెడ్పిటిసికి బిజెపి జిల్లా అధ్యక్షుడు నియమితులైనందుకు గుడత్నూర్ మండలం ప్రజలు మరియు బిజెపి నాయకులు కార్యకర్తలుహర్షం వ్యక్తం చేశారు.

## బిజెపి జిల్లా అధ్యక్షుడికి ఘన సన్మానం



**గుడిహత్నూర్,జనవరి 31, మేజర్ న్యూస్** మండలం కేంద్రంలో భారత జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడిగా పతంగె ఎంపిక కావడం పట్ల ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జిల్లా నాయకులు కార్యకర్తలు హర్ష వ్యక్తం చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ లక్ష్మణ్ బ్రహ్మానంద్,మొదటిసారిగా బోథ్ అసెంబ్లీ,కి, జిల్లా, అధ్యక్ష పదవి రావడం చాలా సంతోషం, ఉందని అన్నారు. జిల్లా నాయకులకు రాష్ట్ర నాయకులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ, భరత్, బిజెపి కార్యకర్తలు శివ కేంద్రీ, ఉత్తమ, తిడికే, విట్టల్, భగవాన్ దాస్, ఉత్తమ, శ్రీధర్ తులసి దాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్పంచు లకు వీడ్కోలు

**పెంచికల్ పేట,జనవరి31,సూర్య మేజర్ న్యూస్** పెంచికల్పేట్ మండలంలోని గ్రామ సర్పంచు పదవి కాలం ముగియడంతో బుధవారం ఎల్లూరు గ్రామ పంచాయతీ సర్పంచ్ దుర్గం రాజన్న కు స్థానిక నాయకులు కార్యకర్తలు, యువకులు, గ్రామస్తులు, గ్రామ పంచాయతీ కార్యాలయ వద్ద అధికారులు ఎంపీడీ ఓ గంగా సింగ్, తోటి సర్పంచ్ మిత్రులు సంజీవ్, సుధాకర్, జాజిమొగ్గా శ్రీనివాస్ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి సన్మానించారు ఈ కార్యక్రమంలో ముఖ్యలు బి ఆర్ ఎస్ మండలం అధ్యక్షుడు చౌదరి తిరుపతి, నాయకులు, రాజన్న కొండయ్య తదితరులు పాల్గొన్నారు.



# కడెం ప్రాజెక్టును సందర్శించిన ఎన్డీఆర్ఎఫ్ టీమ్

**కడెం,జనవరి 31 సూర్య మేజర్ న్యూస్**



కడెం ప్రాజెక్టును నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ టీమ్ సభ్యులు బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా కడెం ప్రాజెక్టు గేట్లను ఇన్స్పెక్టర్ పింటు నంది పరిశీలించారు. అనంతరం పాండవపూర్ గ్రామంలో ప్రకృతి విపత్తుల కారణంగా జరిగే అనర్థాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు . ముందుగా రైతులు పొలాలకు వెళ్ళినప్పుడు జరిగే విపత్తుల గురించి వాటికి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. అనంతరం గుండె పోటు వచ్చిన వ్యక్తికి ఎలాంటి వైద్య చికిత్సలు అందించాలనే విషయాల గురించి తెలిపారు. అదేవిధంగా వర్షాకాలంలో వచ్చే వరదల గురించి, వరదలు వచ్చినప్పుడు ఎలా తమను తాము రక్షించుకోవాలి, తమతో పాటు ఎదుటివారిని ఎలా రక్షించాలి అనే విషయాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కడెం ఎమ్మార్వో సుజాత, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన మండల కమిటీ ఎన్నిక

**- డీజేఎఫ్ మహాసభను విజయవంతం చేయండి**

**- డీజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోరుకంటి సురేష్**



**లక్సెట్టిపేట,జనవరి31,సూర్య మేజర్ న్యూస్**

జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 6న హైదరాబాద్లో జరిగే డీజేఎఫ్ మహాసభను విజయవంతం చేయాలని డీజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోరుకంటి సురేష్ పిలుపునిచ్చారు.బుధవారం లక్సెట్టిపేట పట్టణంలోని విశ్రాంతి భవనంలో మహాసభ పోస్టర్లను స్థానిక నాయకులతో కలిసి ఆవిష్కరించారు.ఈసందర్బంగా అయన మాట్లాడుతూ..ఎన్నో అవంతరాలను ఎదుర్కొని సమాజ సేవ చేసేది జర్నలిస్టులేనన్నారు.ప్రభుత్వం ద్వారా అమలయ్యే సంక్షేమ పథకాలను జర్నలిస్టులకు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈకార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి అనపర్తి కుమారస్వామి,ఉపాధ్యక్షులు కుషణపల్లి సతీష్,జిల్లా నాయకులు పిట్టల సతీష్ పాల్గొన్నారు.ఈసందర్భంగా మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మండల అధ్యక్షులుగా రాంపల్లి మధుకర్,మండల ప్రధాన కార్యదర్శి బైరం లింగన్న,ఉపాధ్యక్షులు చీకటి తిరుపతి,మేడి భానుచందర్,సహాయ కార్యదర్శి బీనవేనీ.సందీప్ యాదవ్,కోశాధికారి బోరే రమేష్,ప్రచార కార్యదర్శి శనిగారపు శ్రీకాంత్,గౌరవ అధ్యక్షులు ప్రసన్న,ప్రధాన సలహాదారు అల్లంపెల్లి రమేష్ ను ఎన్నుకున్నారు.ఈకార్యక్రమంలో డిజెఎఫ్ సభ్యులు శ్రీకాంత్,రాకేష్,శివ ప్రసాద్, సతీష్,రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# పురాణం సతీష్ జాగ్రత్త మేం కాంగ్రెస్ వాళ్ళం తలుచుకుంటే నిన్ను బెల్లంపల్లిలో అడుగుపెట్టనీయం బండి ప్రభాకర్

**బెల్లంపల్లి జనవరి 31 సూర్య మేజర్ న్యూస్,**



పురాణం సతీష్ జాగ్రత్త మేం కాంగ్రెస్ వాళ్ళం తలుచుకుంటే నిన్ను బెల్లంపల్లిలో అడుగు కూడా పెట్టనీయం ఖబడ్దార్ మా ఎమ్మెల్యే లోకల్ లో లేని సమయం చూసి పిచ్చి మాటలు మాట్లాడుతున్నావ్ గెలిచిన నెల రోజుల్లోనే కోటి రూపాయలతో రోడ్లు వేయించాడు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారు. 10 సంవత్సరంల కాలంలో మీ ప్రభుత్వం ఏం చేసిందో బెల్లంపెల్లి నియోజకవర్గం ప్రజలు అందరు చూసి తగిన బుద్ధి చెప్పిన ఇంకా మీరు అధికారం మదంలోనే ఉన్నారనుకొని పిచ్చికూతలు కూస్తున్నారు. ఖబర్దార్ ఇంకోసారి మా కాంగ్రెస్ నాయకుల గురించి మాట్లాడిన వారి జోలికొచ్చిన బెల్లంపల్లి నుండి నిన్ను తరిమికొడతాం బెల్లంపల్లిలో అడుగు కూడా పెట్టనివ్వం. అని ప్రభాకర్ది ప్రభాకర్ యాదవ్ టిపీసీసీ ఓబిసి రాష్ట్ర వైస్ చైర్మన్ అన్నారు.

# గొలేటి తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఆద్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన



**రెబ్బెన,జనవరి31,సూర్య మేజర్ న్యూస్**

రెబ్బేన మండలం గొలెటి గ్రామపంచాయతీ పరిధిలోని అమీన్ గూడ గ్రామంలో గొలెటి శాఖ తెలంగాణ గ్రామీణ బ్యాంకు వారీ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత పై అవగాహనను బుధవారం నిర్వహించారు. కళాజత బృందం ఆట పాటల ద్వారా ప్రజలకు బ్యాంకు సేవల గురించి అవగాహన కల్పించారు. ప్రధాన మంత్రి సురక్షా బీమా యోచన,అటల్ పెన్షన్ బీమా యోజన పథకాల గురించి గ్రామస్థులు తెలిపిరు. డిజిటల్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని,ఏటీఎం పిన్ నెంబరు ఎవరికి చెప్పకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో గొలేటి శాఖ తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ విశ్వప్రసాద్,ఫీల్డ్ఆఫీసర్ శ్రావణ్ ,క్యాషియర్ సురేష్ ,బ్రాంచ్ స్టాఫ్ ఇమ్రాన్,దుర్గం జనార్దన్ , ఐకేపీ సిబ్బంది రవి,కృష్ణ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# తుమ్మిడిహెట్టిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు

**కౌటాల జనవరి 31 సూర్య మేజర్ న్యూస్**



మండలంలోని తుమ్మిడిహెట్టి గ్రామ పంచాయితీ పరిధిలోని పీ.పీ నగర్ లో ట్రైబల్ వెల్ఫేర్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ (ఐటీడీఏ) ద్వారా మంజూరు అయిన రూ. 2.50 కోట్ల అంచనాతో మంజూరైన బీటీ రోడ్లకు శంకుస్థాపన చేసిన సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు.ఈ సంధ్భంగా వారు మాట్లాడుతూ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ద్వారా ఏజెన్సీ గ్రామాలలో అభివృద్ధి పనులను చేపట్టనున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ చరణ్ దాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు బండి రాజేందర్ గౌడ్, మండల అధ్యక్షులు వాను పటేల్ ,మాజీ జెడ్పీటీసీ ఎల్ములే మల్లయ్య, కుంచాల సత్తయ్య, కుంచాల విజయ్, ఆదే చందు ఎల్ములే మధుకర్, మండల ప్రధాన కార్యదర్శి మృత్యుంజయ్ కవిరాజ్, చందన్ ఖడే తిరుపతి, తిరుపతి గౌడ్ , మేకల తిరుపతి, లెండుగురే బాబురావు తదితరులు పాల్గొన్నారు.



# ప్రాక్టికల్ పరీక్షలకు సర్వం సిద్ధం చేసిన అధికారులు

**నిర్మల్, జనవరి 31, సూర్య మేజర్ న్యూస్**

ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు జిల్లా నోడల్ అధికారి పరుశు రాం తెలిపారు. ప్రాక్టికల్ పరీక్షలకు జిల్లావ్యాప్తంగా 8489 మంది విద్యార్థులు హాజరవుతున్నారని ఇందులో జనరల్ విద్యార్థులు 6458 మంది కాగా ఒకేషనల్ విద్యార్థులు 2031 మంది ఉన్నారు. వీరందరి కోసం జిల్లావ్యాప్తంగా 42 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు.



## ఓటరు జాబితా పరిశీలకులకుల సమావేశానికి హాజరు కావాలి.జిల్లా కలెక్టర్,ఆశిష్ సాంగ్వాన్



**నిర్మల్,జనవరి31,సూర్య మేజర్ న్యూస్**

ఫొటో ఓటరు జాబితా సవరణ కార్యక్రమం-2024లో ఉమ్మడి జిల్లా నిర్మల్, ఆదిలాబాద్ , కోమురం భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాలకు ఓటరు జాబితా పరిశీలకులుగా నియమించబడిన ప్రభుత్వ సంస్థలు, శాఖల ప్రత్యేక కార్యదర్శి బి. భారతి లక్‌పత్ నాయక్ వచ్చే నెల ఫిబ్రవరి 2వ తేదీన ఉదయం 11.00 గంటలకు నిర్మల్ జిల్లా సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించనున్న సమావేశానికి హాజరు కానున్నారని జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. ఈ సమావేశానికి నిర్మల్, ఆదిలాబాద్, కొమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాల ఎన్నికల అధికారులు, సహాయ ఎన్నికల అధికారులు, రిటర్నింగ్ అధికారులు వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు హాజరవుతారని, అధికారులు తమ నివేదికలతో సకాలంలో సమావేశానికి హాజరుకావాలని తెలిపారు.

## ఇతరులకు ఇబ్బంది కలగకుండా వాహనాలు నడపాలి: ఎస్పీ

**నిర్మల్ జనవరి 31, సూర్య మేజర్ న్యూస్**




రోడ్డుపై వాహనాలు నడిపే ప్రతి ఒక్క వ్యక్తి నిబంధనలను పాటించి ఇతరులకు ఇబ్బంది కలగకుండా జాగ్రత్తగా వాహనాలను నడపాలని ఎస్పీ జానకి షర్మిల అన్నారు.బుధవారం నిర్మల్ మండలంలోని అక్కాపూర్లో రోడ్డు భద్రతా వారోత్సవాల్లో పాల్గొని మాట్లాడారు. రోడ్డు సేఫ్టీ గురించి ప్రతిఒక్కరు తప్పనిసరిగా తెలుసుకోవాలన్నారు. ఎక్కువశాతం అధిక వేగంతో రోడ్డుపై వాహనాలను నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతాయని తెలిపారు.

## రోడ్డు భద్రత నియమాలపై విద్యార్థులకు అవగాహన



**నిర్మల్ జనవరి 31, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్‌లోని ఓ ప్రైవేట్ పాఠశాలలో ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో బుధవారం రోడ్డు భద్రత నిబంధనలపై అవగాహన కల్పించారు. ఎస్ఐ సాయి కృష్ణ మాట్లాడుతూ రోడ్డు దాటేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, రోడ్డుపై ఏ పక్కన నడవాలనే విషయాలను విద్యార్థులకు వివరించారు. అమ్మానాన్నలకు రోడ్డు నిబంధనలు పాటించేలా తెలుపాలని విద్యార్థులకు సూచించారు.

## రోడ్డు ప్రమాదాల నివారణలో భద్రతా నిబంధనల పాటింపు తప్పనిసరి

### - జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్



**మంచిర్యాల ప్రతినిధి,జనవరి 31,సూర్య మేజర్ న్యూస్ :**

రహదారులపై రోడ్డు ప్రమాదాల నివారణలో భద్రతా నిబంధనలు పాటించడం తప్పనిసరి అని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో రోడ్డు-భవనాల శాఖ అధికారులు, ఎం.వి.ఐ.లు, అధికారులతో రోడ్డు ప్రమాదాల నివారణలో తీసుకోవలసిన చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వాహనదారులు, పాదచారులు ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా నియమ, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని అన్నారు. ప్రజలు రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు అవగాహన కల్పించే విధంగా ఈ నెల 15వ తేదీ నుండి ఫిబ్రవరి 14వ తేదీ వరకు జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని, రోడ్డు భద్రతా నిబంధనలు పాటించడం ద్వారా సురక్షితమైన ప్రయాణం చేయవచ్చని, ప్రమాదాలకు గురయ్యే అవకాశం తక్కువగా ఉంటుందని తెలిపారు. రోడ్డు భద్రతా నిబంధనలపై ప్రత్యేక కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, అనేక ప్రమాదాల నుండి రక్షిస్తుందని తెలిపారు. కారు నడిపే వారు, కారులో ప్రయాణించే వారు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని, మొబైల్ మాట్లాడుతూ వాహనం నడుపరాదని, మద్యం సేవించి వాహనం నడుపరాదని తెలిపారు. ప్రయాణికులను గమ్యస్థానానికి చేరవేసే ఆటోలు, జీపులు ఇతర ప్రైవేట్ రవాణా వాహనాలు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోరాదని, వాహనదారులు రహదారులలో విధించిన వేగ పరిమితిని మించి అతి వేగంగా ప్రయాణం చేయరాదని, తప్పనిసరిగా నిబంధనలను పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాలతో అనేక కుటుంబాలు రోడ్డున పడి ఆర్థికంగా చితికిపోతున్నాయని, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రాణాలతో పాటు కుటుంబాన్ని కూడా కాపాడుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**నిర్మల్ జనవరి 31, సూర్య మేజర్ న్యూస్**



నిర్మల్ రూరల్ మండలంలోని లంగ్డాపూర్ గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనంలో ప్రజలకు ఇబ్బంది కలగకుండా పరిపాలన చేయాలని సర్పంచ్ లకు సూచించారు. కేంద్ర ప్రభుత్వం నిధులతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, నాయకులు, తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్సీ ప్రమాణస్వీకారాన్ని హైకోర్టులో అడ్డుకున్న గత ప్రభుత్వ నాయకులకు గుణపాఠం చెప్తాం

### ...కడపత్రి తిలక్ రావ్ టీజెఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు




**ఖానాపూర్ జనవరి 31 సూర్య మేజర్ న్యూస్**

ప్రొఫెసర్ కోదండరాం పై అనుచిత వ్యాఖ్యలు చేసినటువంటి వారికి బుద్ధి చెప్తాం,దాసోజ్ శ్రవణ్ ఏ ఉద్యమంలో పాల్గొన్నారో బహిరంగ చర్చకు రావాలని టిజెఎస్ జిల్లా అధ్యక్షులు తిలక్ రావ్ అన్నారు. ఉద్యమ శిఖరం ప్రొఫెసర్ కోదండరాం అనేక పోరాటాలు చేసి తెలంగాణ సాధించడంలో కీలకపాత్ర పోషించారని కానీ టిఆర్ఎస్ నాయకులు ఆయన పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదు అన్నారు. గత పది సంవత్సరాల కాలంలో టిఆర్ఎస్ ఇంటింటికి ఉద్యోగం, ఉచిత విద్య, దళిత ముఖ్యమంత్రి, మూడెకరాల భూమి,డబుల్ బెడ్ రూమ్ లాంటి వాగ్దానాలు చేసి మోసం చేసిందని అన్నారు.రాష్ట్రం ఏర్పడిన కాలంలో మిగులు బడ్జెట్గా ఉన్న రాష్ట్రాన్ని దివాళా తీసినారని, గత పది సంవత్సరాలు కిందట కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో వేల కోట్ల ఆస్తులను కూడా పెడితే, ఈ పదేళ్ల కాలంలో టిఆర్ఎస్ పార్టీ అన్ని శాఖలలో వేల కోట్ల రూపాయల అవినీతి చేసి పుట్టిన బిడ్డ మీద కూడా లక్షల రూపాయల అప్పు ఉండేటట్లు చేసిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి కేవలం యాభై రోజులు అయిందని, కాంగ్రెస్ పార్టీపై అక్కసుతో టిఆర్ఎస్ నాయకులు, మాజీ మంత్రి కేటీఆర్ అనుచిత వ్యాఖ్యలు చేస్తూ ఉన్నారని అన్నారు.తెలంగాణ ప్రజలు బుద్ధి చెప్పిన వీరిలో మార్పు రాలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కమలాకర్, జిల్లా రైతు విభాగం నాయకులు రాజేశ్వర్ రెడ్డి,పన్నాల లింగన్న,టీజెస్ జిల్లా యూత్ నాయకులు బెనహర్, నాగేందర్, నరేష్, చిన్ని, శ్రీనివాస్, సంపత్ రావు, అశోక్, సాయి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి డిగ్రీ విద్యార్థులకు ఇంటర్న్ షిప్

-'టీచ్ ఫర్ చేంజ్' సంస్థ ద్వారా శిక్షణ తరగతులు
-బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. టీఎస్ ప్రవీణ్ కుమార్
-తమ విద్యార్థులకు అవకాశం కల్పించడం పట్ల హర్షం



**బెల్లంపల్లి, జనవరి 31, సూర్య మేజర్ న్యూస్:**
బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు 'టీచ్ ఫర్ చేంజ్' అనే సంస్థ సహకారంతో ఇంటర్న్ షిప్ అవకాశం కల్పిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ టి ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ప్రముఖ సెలబ్రిటీ మంచు లక్ష్మీ సహకారంతో 'టీచ్ ఫర్ చేంజ్' సంస్థ వారు ఈ విషయంలో విద్యార్థులతో ఇంటరాక్ట్ అయ్యారు. బుధవారం ఆన్లైన్ వేదికగా జూమ్ మీటింగ్ ద్వారా బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులతో సమావేశం అయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ చోట్ల నుంచి కూడా విద్యార్థులు హాజరైన ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు చురుగ్గా పాల్గొన్నారు. ముఖ్యంగా విద్యార్థినులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

**ఆన్ లైన్ వేదికగా అవగాహన**

ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్‌గా ఐశ్వర్య ఉపాధ్యాయ వ్యవహరించారు. టీచ్ ఫర్ చేంజ్ సంస్థ తరపున బుధవారం ఉదయం 11:30 గంటల నుంచి ఒంటి గంట వరకు విద్యార్థులకు వివిధ విషయాలపై అవగాహన కల్పించారు. బాలికా విద్యార్థులు నైపుణ్యాలను, మెలకువలను పెంచుకునే విషయంలో,వారికి సంబంధించిన వివిధ ఆరోగ్య సమస్యలపైనా చర్చించారు. ఈ విషయంలో విద్యార్థులకు ఎలాంటి సందేహాలు ఉన్నా అందుకు సంబంధించిన నివృత్తి చేయనున్నట్లు చెప్పారు.

**ఫిబ్రవరి రెండవ వారంలో ప్రత్యక్ష కార్యశాల**

బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫిబ్రవరి రెండో వారంలో ప్రత్యక్ష కార్యశాల(వర్క్ షాప్) నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ టి ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. విద్యార్థుల్లో ఉన్న హస్తకళ నైపుణ్యాలు బయటకు తీయడం, కథలు వల్లించే శైలిని అలవర్చుకోవడం, ఆరోగ్యాన్ని కాపాడుకోవడం, తద్వారా స్కూలు విద్యార్థులకు కౌన్సిలర్స్‌గా వ్యవహరించేలా తయారు చేయడంతో పాటు, వారికి 30 రోజుల తర్ఫీదు అందించడం ఈ కార్యశాల (వర్క్ షాప్) యొక్క ముఖ్య ఉద్దేశమని వివరించారు. 30 రోజుల ఇంటర్న్ షిప్ పూర్తి చేసుకున్న తర్వాత సంస్థ వారిచేత కళాశాల విద్యార్థులకు 'శిక్షణ పత్రము' (ట్రైనింగ్ సర్టిఫికెట్) అందించనున్నట్లు చెప్పారు. కావున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,తద్వారా విద్యార్థులు తమలో ఆత్మస్థైర్యాన్ని, జీవన మెలకువలను అభివృద్ధి చేసుకోవాలని ప్రిన్సిపాల్ పిలుపునిచ్చారు. బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ఈ విషయంపై దృష్టి సారించి తమ కళాశాలలో చదువుతున్న వారి యొక్క పిల్లలను కళాశాలకు క్రమం తప్పకుండా పంపించాలని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## మంచిర్యాల టీఎన్జీవో యూనిట్లో లో నామినేటెడ్ పదవులు

**మంచిర్యాల టౌన్,జనవరి 31,సూర్య మేజర్ న్యూస్:**
మంచిర్యాల జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో యూనియన్ మంచిర్యాల యూనిట్ కార్యవర్గంలో బుధవారం 8 మందిని నామినేటెడ్ పోస్టుల క్రింద నియమించడం జరిగిందని టీఎన్జీవో నాయకులు తెలిపారు. నామినేటెడ్ పదవులు పొందిన వారికి ముఖ్యఅతిథిగా హాజరైన ఉమ్మడి జిల్లా టీఎన్జీవో యూనియన్ కో-ఆర్డినేటర్ సంద అశోక్ నియామక పత్రాలు అందజేశారు. మంగళవారం జరిగిన మంచిర్యాల యూనిట్ ఎన్నికల్లో గెలుపొందిన ఎన్. గోపాల్ ప్యానెల్ బుధవారం కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేసి ఒక తీర్మానం ద్వారా క్రింద తెలిపిన వారిని నామినేటెడ్ పోస్టుల కింద భర్తీ చేయడం జరిగింది. ఉపాధ్యక్షులుగా ఎన్. శ్రీనివాస్, పి. పద్మ, కే. సతీష్ రావు, జాయింట్ సెక్రటరీలుగా డి. విజయ, మజర్, సునీతా రాణి, సంజీవ్ కుమార్, రాజేందర్ మరియు కార్యవర్గ సభ్యులుగా ప్రణయ్ గౌడ్ నియమించబడ్డారు. వీరందరిని టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి శాలువాలతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాపు, మంచిర్యాల యూనిట్ అధ్యక్షులు నాగుల గోపాల్ మరియు సునీత, ప్రభ, కెజియా రాణి, యూసఫ్, రామ్ కుమార్, తిరుపతి, సతీష్, వెంకటేష్ మరియు సరిత తదితరులు పాల్గొన్నారు.



## గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ అధికారుల దాడులు



**కడెం,జనవరి 31 సూర్య మేజర్ న్యూస్**
కడెం మండలంలోని చిన్న బెల్లాల్‌తో పాటుగా కడెం కేంద్రంలో ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించారు. మునిగంటి గంగవ్వ వద్ద సుమారు ఐదు లీటర్ల నిషేధిత గుడుంబా స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. అదే విధంగా వంద లీటర్ల పులియబెట్టిన బెల్లం పానకంను పట్టుబడిన నేర స్థలం వద్ద అధికారులు ధ్వంసం చేశారు. ఇందులో రాయబారపు రవికుమార్ నిర్మల్ స్టేషన్ ఎక్సైజ్ ఎస్సై , సిబ్బంది ముత్యం, రషీద్, రవళి తదితరులు పాల్గొన్నారు.

## "స్పెల్ విజార్డ్" పోటీలో సత్తా చాటిన కుంటాల విద్యార్థి



**కుంటాల,జనవరి 31,సూర్య మేజర్ న్యూస్**
కుంటాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న రాథోడ్ అరుణ మండల స్థాయి ఆంగ్ల భాష కు సంబంధించిన "స్పెల్ విజార్డ్",డ్రామా పోటీలలో ప్రథమ బహుమతి సాధించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు రతన్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థిని జిల్లా స్థాయిలో కూడా మంచి ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థిని పాఠశాల బృందం బహుమతి ప్రధానం చేస్తూ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గైడ్ టీచర్ లక్ష్మణ్,సీనియర్ ఉపాధ్యాయులు సగ్గం గంగాధర్,సిఆర్పి రాజేశ్వర్ రెడ్డి,ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.

## సోషల్ జస్టిస్ ఫర్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



**భైంసా,జనవరి 31,సూర్య మేజర్ న్యూస్**
భైంసా పట్టణంలో సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ చైర్మెన్ డా.కొప్పుల విజయ్ కుమార్ ఆదేశాల మేరకు నూతన సంవత్సర క్యాలెండర్ ను భైంసా ఏఎస్పి క్రాంతిలాల్ సుభాష్ పాటిల్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ సౌత్ ఇండియ చైర్మెన్ హన్మాగౌడ్,తెలంగాణ రాష్ట్ర ఎడ్యుకేషనల్ చైర్మెన్ చింతల పురుషోత్తందాస్,ముధోల్ తాలుక చైర్మెన్ కె.లక్ష్మినారాయణ,భైంసా చైర్మెన్ కదం వినాయక్ ప్రసాద్ పాటిల్,కుభీర్ మండల చైర్మెన్ సాప పండరి పాల్గోన్నారు.

## ఓబీసీ సాధన సభను విజయవంతం చేయాలి

**చింతలమానెపల్లి,జనవరి31,సూర్య మేజర్ న్యూస్**
ఫిబ్రవరి 3న హైదరాబాదులో నిర్వహించనున్న ఓబీసీ సాధన సభను విజయవంతం చేయాలని ఆరె సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు టొంబ్రె శ్రీనివాస్ కోరారు. మండల కేంద్రంలో విలేకరులతో ఆయన మాట్లాడారు. ఈ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఆరె కులానికి ఓబీసీ సర్టిఫికెట్ లేకపోవడంతో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ విద్యాసంస్థల్లో, ఉద్యోగాలలో అవకాశాలు రాకుండా పోతున్నాయని, ఓబీసీ సాధన కోసం హైదరాబాద్లోని నాచారం రాఘవేంద్ర నగర్ లోని ఏఎన్ఆర్ గార్డెన్స్ లో నిర్వహించే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయ వంతం చేయడం కోసం మండలం నుంచి పెద్ద మొత్తంలో ఆరెకుల బాంధవులు తరలి వెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరె కుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ప్రొ.కోదండరాంకు కేసీఆర్,కేటీఆర్‌లు బేషరతుగా క్షమాపణలు చెప్పాలి



**మంచిర్యాల,జనవరి31,సూర్య మేజర్ న్యూస్**

మంచిర్యాల జిల్లా కేంద్రంలో మంగళవారం తెలంగాణ జన సమితి పార్టీ ఆద్వర్యంలో కేసిఆర్ దిష్టిబొమ్మను స్థానిక ఐబి సెంటర్‌లో దగ్ధం చేసారు. ఈ సందర్భంగా తెలంగాణ జన సమితి రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీ బి. బాబన్న మాట్లాడుతూ సకలజనసేనాని తెలంగాణ దిక్సూచి ప్రొ. కోదండరాం ప్రమాణ స్వీకారం జరగకుండా కోర్టుకు వెళ్ళి తాత్కాలిక నియంత అనందం పొందుతున్న కేసిఆర్ నియంతృత్వ వైఖరిని తెలంగాణ ప్రజలు ఛీ కొడుతున్నారని అన్నారు. కేటిఆర్ కూడా కోదండరాం గురించి మాట్లాడుతుంటే ఇంతకన్న దౌర్భాగ్యం ఇంకేముందని అన్నారు. గత పదేళ్ళలో కెసిఆర్ ప్రభుత్వ అవినీతిని ఎక్కడ భయటపెడతడో అని భయంతో కేసిఆర్ కోదండరాం ప్రమాణస్వీకారాన్ని అడ్డుకుంటున్నారని అన్నారు. కోదండరాం ఉద్యమ నేపద్యం సామాజిక ఉద్యమ చరిత్ర గురించి మాట్లాడే నైతిక హక్కు కేసిఆర్ ,కేటిఆర్‌ల కు లేదని అన్నారు.రానున్న పార్లమెంట్ ఎన్నికలల్లో కాంగ్రేస్‌తో కలిసి తెలంగాణ జన సమితి బిఆర్ఎస్‌కు గుణపాఠం చెబుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో టీజేఎస్ జిల్లా అధ్యక్షులు రాంచందర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గోనెల శ్రీనివాస్, తెలంగాణ జన సమితి విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు బచ్చలి ప్రవీణ్ కుమార్, తెలంగాణ జన సమితి రాష్ట్ర సోషల్ మీడియా చైర్మన్ పాముల వెంకట్ సాయి, తెలంగాణ జన సమితి నాయకులు ప్రశాంత్ రెడ్డి, సంతోష్, అచ్యుత్ రావు, పి. ధర్మ, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ అవార్డ్ గ్రహీత కి సన్మానం



**బోథ్,జనవరి 31,సూర్య మేజర్ న్యూస్**

బోథ్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఆర్.ఐ గా విధులు నిర్వహిస్తున్న సునీత గణతంత్ర దినోత్సవం రోజున జిల్లా కలెక్టర్ చేతులమీదుగా ఉత్తమఉద్యోగి అవార్డు అందుకుంది. ఉత్తమ ఉద్యోగి అవార్డ్ అందుకున్న సునీతకి మాసం లక్ష్మీ వెల్ఫేర్ సొసైటీ అధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయంలో సన్మానం చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ సుభాష్ చంద్ర మాట్లాడుతూ ఇలా ఉత్తమ ప్రతిభ ఉన్నవారికి గుర్తించి సన్మానం చేయడ గొప్ప విషయం అని మాసం లక్ష్మీ వెల్ఫేర్ సొసైటీ కి ధన్యవాదాలు తెలిపారు. తహశీల్దార్ కార్యాలయంలో అర్.ఐ.గా పని చేస్తున్న సునీత ప్రతి పనిలో అంకిత భావంతో విధులు నిర్వహించేదని,ఉద్యోగంలో అంకిత భావంతో ఉంటే గుర్తింపు తప్పక లభిస్తుంది అని అన్నారు.ఇలాగే మరిన్ని అవార్డ్‌లు , పదోన్నతులు పొందాలి అని అభినందించారు .ఈ కార్యక్రమంలో మాసం లక్ష్మీ వెల్ఫేర్ సొసైటీ చైర్మన్ మాసం అనిల్ కుమార్, డిప్యూటీ తహశీల్దార్ మల్లేష్, ఎన్నికల డి.టీ.సూరజ్, వెంకట్, సిబ్బంది సీనియర అసిస్టెంట్‌లు శ్యామ్,రమేష్,ప్రవీణ్,నవీన్,రాజు సొసైటీ సభ్యులు రాజేష్,రాజశేఖర్ మరియు కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## స్టాఫ్ నర్స్ ఉద్యోగలకు ఆదివాసీ యువతుల ఎంపిక





**బోథ్ ,జనవరి 31,సూర్య మేజర్ న్యూస్**

ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన స్టాఫ్ నర్సు ఉద్యోగులకు బోథ్ మండలంలోని ఒకే గ్రామం నుండి ఇద్దరు గిరి పుత్రికలకు స్టాఫ్ నర్స్ జాబ్ ఎంపిక అయ్యారు వివరాలకు వెళ్తే బోత్ మండలంలోని మారుమూల గిరిజన గ్రామమైన కొత్తపల్లి గ్రామానికి చెందిన మడవి సరస్వతి, శ్రీదేవి,అనే గిరిజన అమ్మాయి లకు స్టాఫ్ నర్స్ జాబ్ రావటం తో బుధవారం రోజు ఉదయం ఆర్డర్ కాపి తీసుకోవడానికి హైదరాబాద్ వెళ్ళారు ఇలా ఒకే గ్రామం నుండి ఆదివాసీ గిరిజన గోండు బిడ్డలకు జాబ్ రావడం సంతషంగా ఉంది అని ఐ. టీ. డి. ఎ మాజీ డైరెక్టర్ మెస్రం భూమన్న మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## ఖబడ్దార్ పురాణం సతీష్

### -తెలంగాణ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు కుంబాల రాజేష్

**బెల్లంపల్లి, జనవరి 31, సూర్య మేజర్ న్యూస్:**



బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ పై విమర్శలు చేసిన మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్ వ్యాఖ్యలను ఖండించిన తెలంగాణ మాల మహానాడు మంచిర్యాల జిల్లా అధ్యక్షులు కుంభాల రాజేష్.వారు మాట్లాడుతూ దళిత ఎమ్మెల్యే అయిన గడ్డం వినోద్ పైన అనుచిత వాఖ్యలు చేయడం సరి కాదని బేషరతుగా క్షమాపణ చెప్పాలని లేకపోతే మంచిర్యాల జిల్లాలో పురాణం సతీష్ ని అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోబెల్లంపల్లి పట్టణప్రధాన కార్యదర్శి పైడిమల్ల చంద్రశేఖర్, బెల్లంపల్లి పట్టణ గౌరవ అధ్యక్షులు నంది కొమురయ్య, బెల్లంపల్లి పట్టణ కోశాధికారి పట్నం చక్రధర్, బెల్లంపల్లి పట్టణ ఉపాధ్యక్షులు భూపెల్లి శ్రీధర్, బెల్లంపల్లి పట్టణ సీనియర్ నాయకులు అంగూరి సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో నర్సారెడ్డికి నివాళులు



**నిర్మల్ జనవరి 31, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో బుధవారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ పీసీసీ అధ్యక్షుడు మాజీ మంత్రి నర్సారెడ్డికి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి సంతాపాన్ని ప్రకటించారు. చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ మాట్లాడుతూ నర్సారెడ్డి మరణం నియోజకవర్గానికి తీరని లోటని అన్నారు ఆయన చేసిన అభివృద్ధిని కొనియాడారు. ఇందులో పురపాలక సంఘం పాలకవర్గం సభ్యులు ఉన్నారు.

## 'ర్యాగింగ్కు పాల్పడితే 100కు డయల్ చేయండి'




**నిర్మల్ జనవరి 31, సూర్య మేజర్ న్యూస్**

పట్టణంలోని ఈద్గాం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో షీ టీమ్స్ చేపట్టే విధులపై బుధవారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళ కానిస్టేబుల్ రమాదేవి మాట్లాడుతూ మహిళల రక్షణ కోసం షీ టీమ్స్ నిరంతరం పనిచేస్తున్నాయని తెలిపారు. మహిళలకు, బాలికలకు ఎవరి వల్లనైనా ప్రమాదం అనిపిస్తే లేదా ర్యాగింగ్ కు పాల్పడితే వెంటనే 100కి సమాచారం ఇవ్వాలని తెలిపారు. కార్యక్రమంలో షీ టీమ్ సిబ్బంది రాధిక, ఉపాధ్యాయురాలు పాల్గొన్నారు.

## బెల్లంపల్లిలో మైనార్టీ గురుకుల విద్యార్థినుల ర్యాలీ

**బెల్లంపల్లి టౌన్, జనవరి 31 సూర్య మేజర్ న్యూస్,**

బెల్లంపల్లిలో మైనార్టీ గురుకుల విద్యార్థినులు బుధవారం ర్యాలీ నిర్వహించారు. పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి అడ్మిషన్ ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో ఫిబ్రవరి 6వ తేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని భారీ ఎత్తున ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీ పాఠశాల నుంచి పాత బస్టాండ్ మీదుగా కాంటా చౌరస్తా, మీసేవ వరకు కొనసాగింది. విద్యార్థులు ప్లకార్డులు ప్రదర్శిస్తూ ర్యాలీ నిర్వహించారు విద్యార్థులు మాట్లాడుతూ ప్రభుత్వం మన కోసం ఎంతో మేలు చేసి మన ఊర్లో మనకోసం మైనార్టీ విద్యాలయాలు ఏర్పాటు చేసి మనకు ఎంతో మేలు చేశారని ప్రతి ఒక్కరూ దీన్ని మన పట్టిన ప్రజలు వినియోగించుకోవాలని వారు అన్నారు.



## ఫిబ్రవరి 16 న దేశ వ్యాప్త సమ్మెకు మద్దతు నివ్వండి

### - ఏఐటీయూసీ సెంట్రల్ సెక్రటరీ ఎండి అక్బర్ అలీ

**రామకృష్ణాపూర్,జనవరి31,సూర్య మేజర్ న్యూస్**

ఫిబ్రవరి 16న అఖిలపక్షం ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఖరికి నిరసనగా అన్ని కార్మిక సంఘాలు దేశ వ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చినట్టుగా తెలియజేసిన ఏఐటీయూసీ సెంట్రల్ సెక్రటరీ ఎండి



అక్బర్ అలీ, బుధవారం రామకృష్ణాపూర్ సివిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్ లో కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికులను అనిచివేసే ధోరణి అవలంబిస్తుంది అని ముఖ్యంగా సింగరేణి ప్రాంతంలో కాంట్రాక్ట్ కార్మికుల పరిస్థితి దయనీయంగా ఉందని కనీస అవసరాలు కూడా సరిపడని వేతనాలతో కాంట్రాక్ట్ కార్మికులు సతమాతమవుతున్నారు అని అన్నారు, ఫిబ్రవరి 16న తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెకు అందరూ కార్మికులు మద్దతు తెలియజేసి కార్మికుల ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించిన శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు




**కౌటాల జనవరి 31 సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఈ రోజు సాయంత్రం సందర్శించిన సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలో నూతన కళాశాల భవన నిర్మాణం పూర్తి చేస్తామని, అదనపు తరగతి గదులు నిర్మిస్తామని అన్నారు. ఇది పరీక్షా సమయం కాబట్టి విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధించి తల్లి తండ్రుల పేరు నిలబెట్టాలని తెలియజేశారు.అంతకు ముందు కళాశాల ప్రిన్సిపల్ మరియు అధ్యాపకులు శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబును సన్మానించి విద్యార్థులకు అదనపు గదులు కావాలని కోరారు.

## సీఎం అయ్యాక రేవంత్ రెడ్డి తొలి సభను విజయవంతం చేయాలి

**నిర్మల్ జనవరి 31, సూర్య మేజర్ న్యూస్**



సీఎం రేవంత్ రెడ్డి ఫిబ్రవరి 2న ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి సభలో పాల్గొననున్నారు. ఈ వేదిక నుంచే సీఎం పార్లమెంట్ ఎన్నికల శంఖాన్ని పూరించనున్నారు. గతంలో పీసీసీ చీఫ్ బాధ్యతలు చేపట్టినప్పుడు కూడా రేవంత్ ఇంద్రవెల్లిలో భారీ సభ నిర్వహించారు. ఇప్పుడు కూడా సీఎం అయ్యాక తొలి సభ అక్కడే ఏర్పాటు చేస్తున్నారు. అక్కడి అమరుల స్మారక స్మృతి వనానికి ఆయన శంకుస్థాపన చేస్తారు. ఫిబ్రవరి 2న ఇంద్రవెల్లిలో జరిగే సీఎం రేవంత్ రెడ్డి సభను సమిష్టి కృషితో విజయవంతం చేద్దామని నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు అన్నారు. బుధవారం నిర్మల్ పట్టణంలోని ఆయన నివాసంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక జరిగే తొలి సభ కావడంతో వేలాది మందితో తరలి వెళ్లి సభను విజయవంతం చేద్దామని తెలిపారు.

## కిశేష జీవితాన్ని సంతోషంగా గడపాలి



**మందమర్రి టౌన్, జనవరి 31, సూర్య మేజర్ న్యూస్.**

సింగరేణి ఉద్యోగి పదవి విరమణ అనంతరం శేష జీవితాన్ని ఆనందంగా గడపాలని ఏరియా స్టోర్స్ ఎస్ఇ పైడిశ్వర్ ఆకాంక్షించారు. ఏరియా స్టోర్స్ లో సర్ఫేస్ జనరల్ మజ్దూర్ గా విధులు నిర్వహించి బుధవారం పదవి విరమణ పొందుతున్న జక్కుల శ్రీనివాస్ అతని సతీమణి స్వరూప దంపతులను శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించి ప్రశంస పత్రం, బహుమతులు, జ్ఞాపికను అందజేశారు. అనంతరం పైడిశ్వర్ మాట్లాడుతూ శ్రీనివాస్ క్రమశిక్షణ గల కార్మికుడని, క్రమశిక్షణతో తన విధులు నిర్వహించి, పూర్తి ఆరోగ్యంతో పదవీ విరమణ పొందడం అభినందనీయమని కొనియాడారు. శ్రీనివాస్ ను ఉద్యోగులు స్ఫూర్తిగా తీసుకొని, క్రమశిక్షణతో కూడిన జీవితాన్ని జీవిస్తూ, ఎల్లప్పుడు రక్షణతో కూడిన విధులు నిర్వహించాలన్నారు. అనంతరం ఏరియా స్టోర్స్ సిబ్బంది, ఏఐటీయూసి, ఐఎన్టీయూసీ, నాయకులు శ్రీనివాస్ కుటుంబ సభ్యులు, ఆయన సహచర ఉద్యోగులు, మిత్రులు, కాంట్రాక్ట్ కార్మికులు శ్రీనివాస్, స్వరూప దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా స్టోర్స్ సిబ్బంది శశిధర్, వెంకటేశ్వర్లు, పరుశురాం, గోలి సత్యనారాయణ,డి నాగేష్,ఎస్కే బాబా, జే శశిధర్, కాసర్ల సత్యనారాయణ, ఎస్ రంజిత్, ఏఐటియుసి నాయకులు కే ఓదేలు, శ్రీనివాస్, నాగమణి, అరుణ, ఐఎన్టియుసి నాయకులు డి కిషోర్,ఏ సమ్మయ్య, సుగుణాకర్, శ్రావణ్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మండల స్థాయి సమావేశం

**ఖానాపూర్ రూరల్, జనవరి 31 ,సూర్య మేజర్ న్యూస్**



ఫిబ్రవరి 2న ఇంద్రవెల్లిలో సీఎం సభకు ఖానాపూర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం సమావేశం జరిగినది ఈ సమావేశంలో మున్సిపల్ కౌన్సిలర్లు సర్పంచులు ఉప సర్పంచ్లు ఎంపీటీసీలు వార్డ్ మెంబర్లు గ్రామ , పట్టణ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొనగలరు విజ్ఞప్తి చేసినారు పెద్ద ఎత్తున కార్యకర్తలు రావాలని ఖానాపూర్ మండల ప్రెసిడెంట్ దయానంద్ కోరినారు ఇందులో సీనియర్ నాయకులు యూసుఫ్ ఖాన్ ,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రాజుర సత్యం గంగాధర్ జహీర్ ఖాన్ ఏమే మజీద్ పాల్గొన్నారు.

## ఓటరు నమోదు కై వచ్చిన కొత్త ఫారాలు,మార్పులు, చేర్పుల పై అధికారులతో సమీక్ష సమావేశం - కలెక్టర్ ఆశిష్ సాంఘ్వాన్

**నిర్మల్ జనవరి 31, సూర్య మేజర్ న్యూస్**

ఓటరు నమోదు కై వచ్చిన కొత్త ఫారాలు,మార్పులు, చేర్పుల పై మూడు నియోజక వర్గాల రిటర్నింగ్ అధికారులు, తహసీల్దార్ల తో సమావేశం నిర్వహించారు .ఓటరు జాబితా లో నమోదైన డూప్లికేట్, డబుల్ నేమ్స్, జనవరి 22 నాటికి 18 సం.. లు నిండిఓటరు గా నమోదు చేసుకున్న వారి వివరాలు నియోజక వర్గాల వారిగా వచ్చిన దరఖాస్తులను %జూం% ల వారిగా %ఎశ్రీశీ% లు వెరిఫై చేసి నివేదికలు సమర్పించాలని, మండలాల వారిగా సమీక్షించి పెండింగ్ లో ఉన్న డూప్లికేట్, డబుల్ నేమ్స్ పై ఫీల్డ్ విసిట్ చేసి ఫిబ్రవరి 2 లోగా పూర్తి చేసి నివేదిక సమర్పించాలని అన్నారు. తహశీల్దార్లు మధ్యాహ్నం నుంచి ఫీల్డ్ లో ఉండాలని ఆదేశించారు.రానున్న పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల మొదటి విడత తనిఖీని ఫిబ్రవరి 5 నుండి చేపట్టాలని రాష్ట్ర ఎన్నికల అదనపు ప్రధాన అధికారి లోకేష్ కుమార్ అన్నారు.ఈవీఎంల మొదటి విడత తనిఖీ పై బుధవారం ఆయన హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో గూగుల్ మీట్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఫిబ్రవరి 5 నుండి చేపట్టనున్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల మొదటి విడత తనిఖీ సందర్భంగా తనిఖీకి ఎంపిక చేయాల్సిన ఈవీఎంలు, వాటి వినియోగం తదితర అంశాలపై ఆయన సూచనలను, సలహాలను ఇచ్చారు. గతంలో మాదిరిగానే ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈవీఎంల మొదటి విడత ఎఫ్ఎల్ సి ని నిర్వహించాల్సిందిగా ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఆశిష్ సాంగ్వాన్ గూగుల్ మీట్ కు జిల్లా నుండి హాజరయ్యారు ఈ సమావేశం లో అదనపు కలెక్టర్లు కిషోర్ కుమార్, ఫైజాన్ అహ్మద్, రిటర్నింగ్ అధికారులు రత్నా కళ్యాణి, కోమల్ రెడ్డి, జివాకర్ రెడ్డి, తహసీల్దార్లు, రెవెన్యు విభాగం అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన గాయకుడు గద్దర్

**మందమర్రి టౌన్, జనవరి 31, సూర్య మేజర్ న్యూస్.**

తన గళంతో ప్రజల్లో చైతన్య స్ఫూర్తిని రగిలించి, ఉద్యమకారుడిగా, విప్లవ కవిగా తన జీవితాన్ని తాడిత పీడిత ప్రజల కోసం త్యాగం చేసి చిరస్థాయిగా ప్రజల హృదయాల్లో నిలిచిన మహోన్నతుడు గద్దర్ అని టాలెంట్ నృత్య అకాడమీ నృత్యదర్శకుడు సునార్కర్.రాంబాబు అన్నారు. బుధవారం గద్దర్ జయంతి సందర్భంగా టాలెంట్ నృత్య కళా నిలయం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం కాంపౌండ్ లో గద్దర్ చిత్రపటానికి కొవ్వొత్తులు వెలిగించి పూలమాలవేసి నివాళులర్పించిన కళాకారులు, నాయకులు. ఈ సందర్భంగా టాలెంట్ నృత్య అకాడమీ నృత్యదర్శకుడు సునార్కర్.రాంబాబు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించి ప్రజాగాయకుడుగా అనేక సంవత్సరాలుగా అణగారిన వర్గాలు, దళిత హక్కులు, రైతుల హక్కుల కోసం పోరాడిన గొప్ప వ్యక్తి గద్దర్ అని అన్నారు. సమాజాన్ని మేల్కొలిపేది పాట అని అణచివేతకు గురైనప్పుడు బలహీన వర్గాలకు అండగా నిలబడేది, ఆధిపత్యాన్ని అంకుశమై ప్రశ్నించేది పాట అని అలాంటి పాటను జనంలోకి తీసుకెళ్లి తన మాటనే పాటగా మలిచిన గొప్ప కళాకారుడని అన్నారు. పీడిత ప్రజల వేదనను చూడలేక కాలమే గద్దర్‌ను కన్నదని ఉద్యమకారులు చెబుతారని ప్రభుత్వాలను కదిలించిన ఆయన పాటకు అంత శక్తి ఉందని, నిత్యం ప్రజా సమస్యలపై పోరాటం సాగించిన గద్దర్ ప్రజా యుద్ధనౌక అయ్యారని, తొలి దశ తెలంగాణ ఉద్యమంలో 1969 లో తన గొంతు వినిపించి, మలి దశ ఉద్యమాన్ని ఉరకలెత్తించినా గద్దర్‌కే చెల్లిందని, తన పాటల ద్వారా ఎంతో మందిలో ఉత్తేజం కలిగించి ఉద్యమానికి ఊపిరి పోశారని కళాకారులు, నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు ముదారపు శేఖర్, సలహాదారులు గుడికందుల రమేష్, మద్దె వేణుగోపాల్ గౌడ్, కళాకారుడు ఇప్ప వెంకటేష్ బీసీ మందమర్రి పట్టణ అధ్యక్షుడు కొండిల్ల శ్రీనివాస్, రవిరాజా, ముదారపు శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.



## మందమర్రి ఏరియాలో 95శాతం బొగ్గు ఉత్పత్తి
## -జీఎం ఏ మనోహర్




**మందమర్రి టౌన్, జనవరి 31, సూర్య మేజర్ న్యూస్.**

మందమర్రి ఏరియాలో జనవరి నెలలో 95శాతం బొగ్గు ఉత్పత్తిని సాధించామని మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఏ మనోహర్ తెలిపారు. బుధవారం ఏరియా జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జనవరి నెలలో మందమర్రి ఏరియాలో సాధించిన బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత, సంక్షేమంపై వివరించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ మందమర్రి ఏరియాలోని కేకే 5 గని 103శాతం, కాసిపేట గని 32శాతం, కాసిపేట-2 గని 32శాతం, శాంతిఖని గని 18శాతం, కేకే ఓసిపి 90శాతం, ఆర్కే ఓసిపి 147శాతం ఉత్పత్తిని సాధించినట్లు జీఎం తెలిపారు. జనవరి నెలలో ఓసిపి ల ద్వారా 115శాతం ఉత్పత్తిని సాధించగా, భూగర్భ గనుల ద్వారా కేవలం 39శాతం ఉత్పత్తి సాధించినట్లు తెలిపారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఏరియా ఉత్పత్తి లక్ష్యంలో జనవరి మాసం వరకు 88శాతం లక్ష్యాన్ని సాధించామని వివరించారు. ఏరియాలోని ఆర్కేపి ఓసిపి, కేకే 5 గనులు సెప్టెంబర్ మాసంలో 100శాతానికి పైగా బొగ్గు ఉత్పత్తి సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఏరియాలో భూగర్భ గనులు ఉత్పత్తి లక్ష్యసాధనలో వెనుకబడి ఉన్నాయని, మిగిలిన గనులు సైతం ఉత్పత్తిలో పుంజుకొని నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించేందుకు ఉత్పత్తి లక్ష్యసాధన మరింత మెరుగుపరుచుటకు కృషి చేస్తున్నామని జీఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఈ అండ్ ఎం నాగరాజు, ఎఫ్ అండ్ ఏ డివైజిఎం ఆర్వీఎస్ఆర్కె ప్రసాద్, సివిల్ డిజిఎం శ్రీనివాసులు, ఐఈడి డిజిఎం రాజన్న, డివైపిఎం లు మైత్రేయ బంధు, ఎండి ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ సర్కిల్ ఫుట్బాల్ టీమ్ కోచ్‌గా ఎన్నిక

**మంచిర్యాల,జనవరి 31,సూర్య మేజర్ న్యూస్ :**

ఫిబ్రవరి 5వ తేదీ నుండి 9వ తేదీ వరకు న్యూఢిల్లీలో జరుగనున్న ఆలిండియా ఫుట్బాల్ టోర్నమెంట్లో పాల్గొనేందుకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్ సర్కిల్ టీమ్ కోచ్ / మేనేజర్‌గా ఈ.ఎస్.శ్యామ్ ఎన్నిక కావడం అభినందనీయమని ఎస్.బి.ఐ. -మంచిర్యాల ఆర్.బి.ఓ. అసిస్టెంట్ జనరల్ మేనేజర్ సంజీబ్ కుమార్ సాహూ అన్నారు. ఈ టోర్నమెంట్లో దేశ వ్యాప్తంగా 16 జట్లు పాల్గొంటాయని, ఈ పోటీలకు హాజరు కానున్న హైదరాబాద్ సర్కిల్ టీమ్ విజయం సాధించాలని ఆకాంక్షించారు. క్రీడాకారులకు అవసరమైన తర్ఫీదు ఇచ్చి పోటీలో విజయం సాధించేలా కృషి చేయాలని అన్నారు.

## సిఎంఓఏఐ ఏరియా కార్యదర్శిగా ఎన్నికైన పైడీశ్వర్ కు సన్మానం

**మందమర్రి టౌన్, జనవరి 31, సూర్య మేజర్ న్యూస్.**



కోల్ మైన్స్ అధికారుల అసోసియేషన్ ఆఫ్ ఇండియా(సిఎంఓఏఐ) ఎన్నికల్లో మందమర్రి ఏరియా కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన ఏరియా స్టోర్స్ ఎస్ఇ పైడీశ్వర్ ను బుధవారం స్టోర్స్ ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా స్టోర్స్ ఉద్యోగులు, మహిళ ఉద్యోగులు ఆయనను శాలువాతో సన్మానించి, పుష్పగుచ్చం అందించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పైడీశ్వర్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన సింగరేణి అధికారులకు, తనతో పాటు విధులు నిర్వహిస్తూ తన అభ్యున్నతి కోరుకుంటున్న స్టోర్స్ ఉద్యోగులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా స్టోర్స్ సిబ్బంది గోలి సత్యనారాయణ, కే ఓదెలు, ఎస్కె బాబా, జై శశిధర్, కాసర్ల సత్యనారాయణ, ఎస్ రంజిత్, మహిళా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

### తానూర్ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న
# ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్

**తానూర్,జనవరి 31,సూర్య మేజర్ న్యూస్**



తానూర్ మండలంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ముధోల్ శాసనసభ సభ్యులు పవార్ రామారావు పటేల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సమావేశంలో భాగంగా సరైన విద్యుత్ సరఫరా,మిషన్ భగీరథనీళ్లు రాక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని,యువత డ్రగ్స్ కు బానిస అవుతున్నారని, పలు గ్రామాలలో బస్ సౌకర్యం లేక ప్రయాణికుల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని పలువురు సభ్యులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా,స్పందించిన ఎమ్మెల్యే ప్రజలకు సరైన విద్యుత్ మరియు నీటి సరఫరాతో పాటు ఉపాధ్యాయ ఖాళీలను భర్తీచేసి విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని,అలాగే డ్రగ్స్ మాఫియాను నిర్మూలించేలా ప్రతిష్టమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఇందులో ఎంపీపీ,ఎమ్మార్వో,ఎంపీడీవో,సర్పంచులు,ఎంపీటీసీలు, ఆయా శాఖల అధికారులు ఉన్నారు.

### ఫిబ్రవరి 2న ప్రభుత్వ సంస్థలు, శాఖల ప్రత్యేక కార్యదర్శిచే ఉమ్మడి జిల్లా సమావేశం
### -జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**మంచిర్యాల,జనవరి 31,సూర్య మేజర్ న్యూస్ :**

ఫొటో ఓటరు జాబితా సవరణ కార్యక్రమం-2024లో మంచిర్యాల, కొమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాలకు ఓటరు జాబితా పరిశీలకులుగా నియమించబడిన ప్రభుత్వ సంస్థలు, శాఖల ప్రత్యేక కార్యదర్శి బి. భారతి లక్పతి నాయక్చే ఫిబ్రవరి 1వ తేదీన నిర్మల్ జిల్లాలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో నిర్వహించ తలపెట్టిన ఉమ్మడి జిల్లా సమావేశం రాష్ట్ర రాజధాని హైదరాబాద్లో అన్ని జిల్లాల కలెక్టర్ల సమావేశం ఉన్నందున ఫిబ్రవరి 2వ తేదీకి వాయిదా వేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. నిర్మల్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఫిబ్రవరి 2వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు నిర్వహించనున్న సమావేశానికి మంచిర్యాల, కొమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాల ఎన్నికల అధికారులు, సహాయ ఎన్నికల అధికారులు, రిటర్నింగ్ అధికారులు, బూత్ స్థాయి అధికారులు హాజరవుతారని, జిల్లా శాఖల సంబంధిత అధికారులు తమ శాఖల ప్రగతి నివేదికలతో సకాలంలో హాజరు కావాలని తెలిపారు.

## సదరం శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి
### - జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి బి. శేషాద్రి

**మంచిర్యాల,జనవరి 31,సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఫిబ్రవరి 6వ తేదీ నుండి నిర్వహించనున్న సదరం శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి బి. శేషాద్రి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. దివ్యాంగ ధృవీకరణ పత్రం కొరకు మీ-సేవలో స్లాట్ బుక్ చేసుకొని నిర్ణీత తేదీలో సదరం శిబిరంలో సంప్రదించాలని, ఫిబ్రవరి 2వ తేదీ ఉదయం 10 గం॥లకు స్లాట్ ఓపెన్ చేయడం జరుగుతుందని, సర్టిఫికెట్ కాల పరిమితి పూర్తి అయిన వారు పునఃరుద్ధరణ కొరకు, నూతన సర్టిఫికెట్ పొందేందుకు సకాలంలో హాజరు కావాలని తెలిపారు. ఫిబ్రవరి 6, 9 తేదీలలో మూగ, చెవుడు (100), 8, 19 తేదీలలో శారీరక వికలాంగులు-ఆర్థో (100), 14, 23 తేదీలలో కంటి చూపు (60), 27, 29 తేదీలలో మానసిక వికలాంగులు (100) లకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, అర్హత గల వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.